# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శుక్రవారం 15 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 15, 2023

KARIMNAGAR

పేజీలు : 8
PAGES




## మంత్రి శ్రీధర్‌బాబు బాధ్యతల స్వీకరణ

రాష్ట్ర సమాచార, సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన సభా వ్యవహారాల శాఖల మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సచివాలయంలోని 3వ అంతస్తులో 10, 11, 12వ బ్లాక్‌లో ఉన్న చాంబర్‌లో వేద పండితుల ప్రత్యేక పూజల మధ్య బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు విజయరమణారావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో పాటు మంథనికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. **- మంథని, డిసెంబర్ 14**

# జీఎస్టీ చెల్లింపునకు ఎసరు?

## జగిత్యాల కేంద్రంగా భారీ దందా




- పన్ను ఎగవేసేందుకు అడ్డదారులు
- ఓ ఆడిటర్ వద్ద పనిచేసిన అసిస్టెంట్ కీలకపాత్ర
- పాత ఫర్మ్‌ల పేరిట బోగస్ టాక్స్ ఇన్‌వాయిస్‌లు సృష్టించి ఎగనామం
- వీటి విలువ దాదాపు ₹200 కోట్ల వరకు ఉంటుందని అంచనా
- ఈ చైన్ లింకు ఉమ్మడి జిల్లాలో సాగిందనే అనుమానాలు
- కలకలం రేపుతున్న బాగోతం
- రంగంలోకి అధికారులు • అక్రమార్కుల్లో వణుకు
- విచారణ చేస్తున్నాం : జీఎస్టీ ఇన్‌చార్జి జాయింట్ కమిషనర్ రవికుమార్

..మధ్యపేజీలో




వస్తు సేవల పన్ను (గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్-జీఎస్టీ) ఎగవేతకు పలువురు ట్రేడర్లు, కాంట్రాక్టర్లు, విభిన్న వర్గాలకు చెందిన వ్యాపారులు అడ్డదారులు తొక్కారు. బోగస్ టాక్స్ ఇన్‌వాయిస్‌లు సృష్టించి.. భారీ దందాకు తెరలేపారు. ఇది ఒకరిద్దరికే పరిమితం కాకుండా.. ఉమ్మడి జిల్లా మొత్తంగా పలువురికి సంబంధమున్నట్టుగా తెలుస్తున్నది. జగిత్యాల జిల్లా కేంద్రంగా సాగిన ఈ దందా సుమారు ₹200 కోట్ల వరకు ఉంటుందని విశ్వసనీయ సమాచారం. అందులో ఓ ఆడిటర్ వద్ద పనిచేసిన అసిస్టెంట్ కీలక పాత్ర పోషించినట్టు సమాచారం కాగా, ఈ వ్యవహారంలో తీగలాగితే డొంకంతా కదులుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు జీఎస్టీ అధికారుల విచారణలో అనేక విషయాలు బహిర్గతమవుతున్నాయని తెలుస్తుండగా.. సంబంధిత వర్గాల్లో కలకలం రేగుతున్నది.

**- కరీంనగర్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**






## కేటీఆర్, కౌశిక్‌రెడ్డి ప్రమాణస్వీకారం

ఇటీవలి ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి సిరిసిల్ల, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, పాడి కౌశిక్‌రెడ్డి గురువారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ రోల్‌మాడల్‌గా, ప్రపంచ దేశాల్లో ఖ్యాతి చాటిన కేటీఆర్ ఐదోసారి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడంపై నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారం కోసం స్పీకర్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పేరు పిలవగానే గ్యాలరీలో కూర్చున్న ఆయన కూతురు శ్రీనికారెడ్డి 'ఐ లవ్ యూ డాడీ' అంటూ పెద్దగా అరచి తన ప్రేమను వ్యక్తపరిచింది.

***- సిరిసిల్ల/ హుజూరాబాద్‌టౌన్, డిసెంబర్14***

## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- పార్టీకి అటుపోట్లు సహజం
- ప్రజల మద్దతుతో గులాబీ జెండాను ఎగురవేయాలి
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- హైదరాబాద్‌లో ఈశ్వర్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎంపీటీసీలు, నాయకులు

.. 8లో



## మంచు దుప్పటిలో..

గజ గజ వణికిస్తున్న చలిలో సామాన్యులు బతుకు పయనం సాగిస్తున్నారు. దట్టంగా కమ్మిన పొగమంచులోనే దైనందిన కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్నారు. పొద్దుపొడవక ముందే ఉన్ని దుస్తులు ధరించి కూరగాయల వ్యాపారులు, పాల విక్రేతలు, పేపర్ బాయ్స్ చలిని జయించి ఎంచుకున్న పనుల్లో నిమగ్నమవుతున్నారు. **- కరీంనగర్ స్టాఫ్ ఫొటోగ్రాఫర్**

## చీపురు పుల్లల వేట.. బతుకు బాట

- సింగరేణి మిగులు భూముల్లో సేకరిస్తున్న గిరి మహిళలు
- అటవీ ఉత్పత్తులను ఆదాయవనరుగా మలుచుకుంటున్న గృహిణులు

..మధ్యపేజీలో